పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 5.08.2014

కరీంనగర్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీసుకున్న నిర్ణయాలు - చేసిన ప్రకటనలు.

1. తెలంగాణ వ్యాప్తంగా అవాస ప్రాంతాలకు మంచినీటిని అందించడం కోసం “డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ ఆఫ్ తెలంగాణ” ఏర్పాటు చేయటం. కృష్ణా, గోదావరి నదుల నుండి 160 టిఎంసిలను త్రాగునీటి కోసం వాడుకోవడం. తెలంగాణలో నిర్మించే ప్రాజెక్టులో 10 శాతం నీటిని మంచినీటి పథకాలకు కేటాయించడం.
2. కరీంనగర్ సిటి రెన్నోవేషన్ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయటం. పట్టణాన్ని అద్దంలా తీర్చి దిద్దడం, పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజి ఏర్పాటు.
3. హైదరాబాద్ తో పాటు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ నగరాలను కూడా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం.
4. అన్ని పట్టణాలు, నగరాల్లో ఎల్ఇడి లైట్ల ఏర్పాటు.
5. హైదరాబాద్ నగరంలో పోలీస్ వ్యవస్థను సంస్కరిస్తున్నట్లే అన్ని జిల్లాల్లో పోలీస్ విభాగంలో ఆధునిక పద్ధతులు అనుసరించడం, కండీషన్ వాహనాలను అందించడం.
6. రామగుండంలో ఎన్టిపిసి ద్వారా 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం.
7. కరీంనగర్ జిల్లా ఆసుపత్రిని నిమ్స్ స్థాయిలో అభివృద్ధి చేయడం, జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో వసతుల కల్పన, ఆపరేషన్ థియేటర్లలో పరికరాల ఏర్పాటు.
8. చెరువుల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యత, ఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమాలను చెరువుల అభివృద్ధికి వినియోగించుకోవడ ం..
9. కాకతీయ కెనాల్, క్యారింగ్ కెపాసిటి 12 నుండి 14 వేల క్యూసెక్కులకు పెంచుట.
10. ఎస్ఆర్ఎస్పి (SRSP) నీటిని రీ జనరేట్ చేసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం..
11. ఎస్ఆర్ఎస్పి (SRSP)- మిడ్ మానేరు మధ్య ఒక చెక్ డ్యాం నిర్మించడం.
12. ఫ్లడ్ ఫ్లో కెనాల్ స్థాయి పెంచడం.
13. ఎస్ఆర్ఎస్పి పరిధిలో ఎత్తైన ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు చిన్న పాటి లిఫ్టులు ఏర్పాటు చేయటం.
14. రాయికల్ వద్ద గోదావరిపై బ్రిడ్జ్, చెక్‌డ్యాం నిర్మాణం.
15. కరీంనగర్ జిల్లాలో రైతులకు రావలసిన ఇన్‌పుట్ సబ్సిడీ వెంటనే అందిండం.
16. జగిత్యాలను జిల్లాగా ఏర్పాటు చేయడం.

17. ఎద్దంకి, కోహెడతో పాటు మరో 7 చోట్ల కొత్తగా వ్యవసాయ మార్కెట్‌లు ఏర్పాటు.

18. వెగురుపల్లి - నీరుకుల్ల మధ్య బ్రిడ్జ్ నిర్మాణం.

19. కరీంనగర్ పట్టణ ప్రజలు బతుకమ్మ ఆడే మానకొండూర్ చెరువును అభివృద్ధి చేయడం.

20. ఎల్లంపల్లి, మిడ్ మానేరు, భూ నిర్వాసితులకు రావలసిన బకాయిలు వెంటనే ఇప్పించడం.

21. కరీంనగర్‌లో మరో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పోస్టు మంజూరు.

22. కరీంనగర్ పట్టణంలో ఇండోర్ సబ్ స్టేషన్‌తో పాటు మరో సబ్ స్టేషన్ ఏర్పాటు.

23. కరీంనగర్ తో పాటు తెలంగాణ జిల్లాల నుండి దుబాయ్ లాంటి దేశాలకు వెళ్లి అవస్థలు పడుతున్న వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం.

24. హుస్నాబాద్ హస్పిటల్‌ను 50 పడకల స్థాయికి పెంపు.

25. రామగుండం పట్టణానికి మంచినీటి కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి 1 టిఎంసి నీటిని తీసుకురావడం.

26. రామగుండంలో సింగరేణి ఆధ్వర్యంలో అధునాతన హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం.

27. రామగుండంలో మైనింగ్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు.

28. రామగుండంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు.

29. మానేరు నదిపై కమాన్‌పల్లి, భూపాలపల్లిని కలుపుతూ వంతెన నిర్మాణం.

30. మంథనిలో 100 పడకల ఆసుపత్రికి స్థల సేకరణ జరపడం.

31. పెద్దపల్లిలో నిర్వహిస్తున్న కమాన్‌పూర్ మార్కెట్‌ను కమాన్ పూర్‌కు తరలించేందుకు చర్యలు.

32. కొండగట్టుపైన 300 ఎకరాల స్థలాన్ని ప్రముఖ పుణ్య క్షేత్రంగా అభివృద్ధి చేయడం. తిరుపతి స్థాయిలో తీర్చిదిద్దడం.

33. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో మంచినీటి పథకాల కోసం ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం.

34. పెద్దపల్లి పట్టణం, మండలానికి మంచినీరు అందించడానికి సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మించడం.

35. పెద్దపల్లి నియోజకవర్గంలోని హుస్సేన్‌మియా వాగుపై మూడు చెక్‌డ్యాంలు నిర్మించడం.

36. కరీంనగర్ జిల్లాలో అవసరమైన మేరకు సబ్‌స్టేషన్ల స్థాపన.

37. పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు నిర్ణయం.

38. తెలంగాణ అమర వీరుడు పోలీస్ కృష్ణయ్య భార్య పద్మావతికి కరీంనగర్ పట్టణంలో 200 గజాల స్థలం కేటాయిస్తూ పట్టాను స్వయంగా అందించిన సిఎం.

39. కృష్ణయ్య కుటుంబానికి రూ. 10 లక్షల నగదు, ప్రభుత్వ ఖర్చులతో పిల్లల చదువుకు హామీ.

40. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల జారీ.

---

**సిపిఆర్ఒ టు సిఎం**